

ఫీజు చెల్లింపుకు గడువు పెంపు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బిఆర్ అంబేద్కర్ యూనివర్శిటీ బిఏ, బికామ్, బిఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థుల ఫస్ట్‌సెమిస్టర్ పరీక్షలు, డిగ్రీ రెండవ సంవత్సరం బ్యాచ్‌కు సంబంధించి విద్యార్థులకు థార్డ్ సెమిస్టర్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, ఫీజుచెల్లింపుకు యూనివర్శిటీ అధికారులు ఈనెల 18వ తేదీ వరకు గడువు నిర్ణయించినట్లు మంగళవారం ఒక ప్రకటనలో కోఆర్డినేటర్ మీరాసాహేబ్ పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 08572-242280 లేదా 07382929664 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

వ్యవసాయరంగంలో డ్రోన్లు

- పురుగు మందుల పిచికారీలో వినియోగం
- 40 శాతం రాయితీపై మంజూరు
- రైతులకు ప్రత్యేక శిక్షణ



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భూసర్వేలో కీలకపాత్ర పోషించిన డ్రోన్లు పురుగుమందుల పిచికారీలో రైతులకు వెన్నుదన్నుగా నిలవనున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం మండలాల వారీగా రైతులకు పురుగుమందుల పిచికారీ కోసం 40 శాతం రాయితీలో అందిచనుంది. సాధారణ పిచికారీ కంటే డ్రోన్ల ద్వారా పిచికారీ చేయడం వల్ల 30శాతం పురగుమందు ఆదా అవుతుందని అంచనా వేస్తున్నారు. అన్ని పంటలకు పిచికారీ చేసేందుకు అనువుగా డ్రోన్లను రూపొందిస్తున్నారు. పొలాన్ని పూర్తిగా పిచికారీ చేసేందుకు డ్రోన్ల వినియోగం అనుకూలంగా ఉంటాయని వ్యవసాశాఖ సూచిస్తోంది. మండలానికి మూడు డ్రోన్లు రాయితీపై మొదటి దశలో ప్రయోగాత్మకంగా ఇవ్వనున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

డ్రోన్ల వినియోగంపై శిక్షణ..

డ్రోన్ల వినియోగంపై రైతులకు శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణకుఅయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించనుంది. రైతులకు అందించే డ్రోన్లు రాయితీని ప్రభుత్వం బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది. ప్రభుత్వం డ్రోన్లను రైతు బృందాలకు అందించనున్నారు. ఈమేరకు రాయితీపై డ్రోన్లను అందించేందుకు జిల్లాలోని ఏ మేరకు అవసరం, ఎంత మంది రైతులు ఆసక్తిగా ఉన్నారనే విషయంపై వ్యవసాయశాఖ ప్రభుత్వానికి నివేదిక పంపాల్సి ఉంటుంది. కస్టమ్ హైరింగ్ సెంటర్ (సిహెచ్‌సీ) బృందాలకు 40శాతం రాయితీపై అందిస్తారు. డ్రోన్ల ధర రూ.8 నుండి 19లక్షల వరకు ఉంటుంది. రైతుల ఎంపిక ఆర్‌బీకేల ద్వారా చేపటనున్నారు. ఇందు కోసం ఎంపిక చేసిన బృందాల్లో ఒకరికి శిక్షణకు పంపుతారు.

పురుగుమందు ఆదా..

సాధారణ పిచికారీ కంటే డ్రోన్ల ద్వారా పిచికారీ చేయడం వల్ల 30శాతం పురుగుమందు ఆదా అవుతుందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. వాతావరణం తేమ, పిచికారీకి అనుకూలంగా లేకున్నా డ్రోన్లను వినియోగించవచ్చని, సాధారణ స్ప్రేయర్లతో చల్లె క్రమంలో అన్ని మొక్కలకు సక్రమంగా పురుగుమందు పిచికారీ చేయడం సాధ్యం కాదని డ్రోన్లు ద్వారా చేయడం వల్ల అన్ని మొక్కలు అందే అవకాశం ఉంటుంది. పై నుండీ స్ప్రే చేయడం వల్ల మొక్కలకు పూర్తిస్థాయిలో పురుగుమందు చెల్లే అవకాశముంది. ఏ దశలో ఏ పంటకు ఎంత మోతాదులో రసాయనం డ్రోన్ల ద్వారా పిచికారీ చేయాలో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండీ ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు అందిస్తారు. అధిక వర్షాల సమయంలో పొలంలోకి రైతులు వెళ్లలేనిస్థితిలో కూడా డ్రోన్ల ద్వారా పురుగుమందులు పిచికారీ చేసే అవకాశముంది. దేశంలోని ఇతర రాష్ట్రాలో డ్రోన్ల వినియోగం అందుబాటులో ఉండటంతో జిల్లాలోని రైతులు కూడా డ్రోన్ల వినియోగంపై ఆసక్త చూపుతారని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

డ్రోన్ల వినియోగంపై రైతులకు శిక్షణ



డ్రోన్ల వినియోగంపై రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాయలంలో శిక్షణ ఇవ్వనున్నాం. ఇందు కోసం జిల్లాలో ఆర్‌బికేల ద్వారా రైతులను ఎంపిక చేయడం జరుగుతోంది. శిక్షణ పూర్తి చేసిన వారికి రాయితీపై డ్రోన్లకు అందించడం జరుగుతుంది. రాయితీపై పొందిన వారు వారి బృందంలో ఉన్న రైతులకు కూడా సహాయ పడుతూ వారిపొలాల్లో పురుగు మందుల పిచికారీకి సాయపడాల్సి ఉంటుంది. ఇందు కోసం వరి, ఉద్యానవన పంటలు ఇతర పంటలు అధిక విస్తీర్ణంలో సాగుచేస్తున్న రైతులకు గుర్తించి బృందాలను ఏర్పాటు చేసే ప్రక్రియ ఆర్‌బికేల ద్వారా చేపడుతున్నాం.

- మురళికృష్ణా, జిల్లా వ్యవసాయాధికారి

డ్రగ్స్ రహిత జిల్లాను చేద్దాం

- కళాశాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ వాడకంపై నిఘా
- దుష్ఫలితాలపై బ్యానర్లు ఏర్పాటు: ఆర్‌డిఓ రాజశేఖర్



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: డ్రగ్స్ రహిత జిల్లా కొరకు కృషి చేద్దామని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం డిఆర్‌ఓ ఛాంబర్‌లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారి ఆధ్వర్యంలో డిఆర్‌ఓ, జడ్పీ సీఈఓప్రభాకర్ రెడ్డితో కలిసి విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్స్ ఇతర సంబంధిత అధికారులతో కలిసి డ్రగ్స్‌రహిత సమాజం ఏర్పాటుకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌ఓ మాట్లాడుతూ ముఖ్యంగా కాలేజీలలో విద్యను అభ్యసించే యువత డ్రగ్స్ భారిన పడకుండా ప్రతిప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో యాజమాన్యం పర్యవేక్షణ ఉండాలన్నారు. అలాగే డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే దుష్ఫలితాలపై వారికి అవగాహన పెంచాలని ఇందుకు సంబంధించిన బ్యానర్లను పోస్టర్లు హోర్డింగులను ప్రతి కాలేజీలలో ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే తరం దేశభవిష్యత్తుకు అభివృద్ధికి తోడ్పాటును అందించేలా కషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో, బస్టాండ్లు, రైల్వేస్టేషన్, ప్రధాన కూడళ్లల్లో ప్రజలకు ఈ అంశానికి సంబంధించిన ప్రభుత్వంచే ఆమోదించబడ్డ బ్యానర్లు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పిల్లల భవిష్యత్తుపై తల్లిదండ్రులకు ఎక్కువ ఆలోచన ఉంటుందని, ఇటువంటి కార్యకలాపాలకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న 14500 నెంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారు అన్ని కళాశాలలో డ్రగ్స్‌వల్ల కలిగే దుష్ఫలితాలకు సంబంధించి విద్యార్థులకు అవ గాహన పెంచాలన్నారు. జిల్లాలో డ్రగ్స్ అమ్మే ప్రాంతాలు, డ్రగ్స్ జిల్లాలోకి తీసుకోని రాకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా 18 నుంచి 21 సంవత్సరాలు కలిగిన యువత, స్లామ్ ఏరియాలలో డ్రగ్స్ వాడకంపై నిఘాను పెంచాలన్నారు. సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఏఈఎస్ ఆయిషా, పివికేఎన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ మీరా సాహెబ్, ఇంటర్మీడియట్ బోర్డ్‌కు సంబంధించిన అధికారి రెడ్డి, చిత్తూరు డిఎల్‌డిఓ రవికుమార్, డివైఈఓ చంద్రశేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.




డ్రగ్స్ దుష్ఫలితాలపై రూపొందిన పోస్టర్లు

తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో విద్యావతి

ప్రజాశక్తి - పాలసముద్రం: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో విద్యావతి తెలిపారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందితో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో తాగునీటి సమస్యలు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని సూచించారు. ముఖ్యంగా మండలపరిధిలోని చేతిబోర్లను గుర్తించి అందులో మరమ్మతులకు గురైన వాటి వివరాలు తెలిపారు. కొన్ని గ్రామాల్లో చెట్లు పెట్టి ఇంతవరకు నీరు పోయడం మరిచారని, అలాంటివి జరగకుండా చూడాలని హెచ్చరించారు. సమావేశంలో మండల విస్తరణ అధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శి నరేష్, ధరణి, సుధాకర్, యశ్వంత్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బాల, జేఈ అనూష సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు సెక్రటరీని సన్మానించిన జడ్పీ ఛైర్మన్



ప్రజాశక్తి- పలమనేరు: ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వక్ఫ్‌బోర్డు జిల్లా సెక్రటరీ మహ్మదీన్ బాషాను జడ్పీఛైర్మన్ జి.శ్రీనివాసులు మంగళవారం శాలువా కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాస్థాయిలో వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకు కషిచేయాలని సూచించారు. పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హేమంత్ కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ మండి సుధా, నక్కపల్లి శ్రీనివాసులు ఉన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి- పలమనేరు: మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు దోర్నాల చెంగన్నవీధి, 19వ వార్డు నీలకుంటలో మంగళవారం ఐద్వా, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా మ్యూజికల్ ఛైర్స్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రధమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో గెలుపొందిన వారికి సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి యశస్విని, ఐద్వా మహిళా కార్యదర్శి జయంతి, యువజన సంఘం నాయకులు రాజా, స్వర్ణలత, సెల్వి, గ్రామస్తులు పాల్గొన్నారు.


ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న గిరిధర్ గుప్తా

ప్రభుత్వ భవన నిర్మాణ పనులను వేగవంతం చేయండి

జిల్లా కలెక్టర్ హరినారాయణన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ యం. హరినారాయణన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణ పురోగతి, గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిపై పంచాయతీరాజ్ ఇంజనీర్లు, సిపిఓ, జెడ్పీ సీఈఓ, పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ, ఈఈలు, డీఈఈలు, ట్రాన్స్కో, ఎంపీడీఓలు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి ముంగిటికి అందించేందుకు ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణం చేపట్టిందన్నారు. ఇందులో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్‌క్లీనిక్‌ల నిర్మాణ పురోగతిపై అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ప్రజాప్రతినిధుల ద్వారా అందిన అంశాలకు సంబంధించి వివిధశాఖల్లో మంజూరైన పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు దష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 2,014 పనులకు సంబంధించి అప్లోడ్ చేయగా ఇందులో పరిపాలన అనుమతులు 1,972కు రావడం జరిగిందని, 71 పనులు పూర్తి కాగా 1,388 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. అలాగే పురోగతిలో ఉన్న పనులలో వేగం పెంచాలని, మొదలు కాని పనులపై అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సంబంధింత అధికారులను ఆదేశించారు.


టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

నగరపాలక కార్యాలయంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

రెవెన్యూ రసీదు పుస్తకాలు స్వాధీనం


రెవెన్యూ విభాగాన్ని తనిఖీ చేస్తున్న నగర కమిషనర్ డాక్టర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక కార్యాలయంలో నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఉదయం కార్యాలయంలో విధులకు హాజరైన కమిషనర్ నేరుగా పురసేవ కేంద్రం, రెవెన్యూ విభాగం, ప్రజారోగ్య విభాగంలోని బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రర్లను తనిఖీ చేశారు. కార్యాలయంలో పురసేవ కేంద్రంలో నగదు, చిట్టా పుస్తకాలు, రెవెన్యూ రసీదులను పరిశీలించారు. రెవెన్యూ పన్నుల వసూళ్లకు సంబంధించిన ప్రక్రియ అంతా ఆన్లైన్లో నిర్వహించవలసిన నేపథ్యంలో మాన్యువల్ బిల్ పుస్తకాలు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 43బిల్లు పుస్తకాలను స్వాధీనం చేసుకున్నారు. వీటిని సమగ్రంగా విచారించాలని ఆదేశించారు. పన్నుల చెల్లింపునకు సంబంధించి మాన్యువల్ రసీదులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరాదని, చెల్లింపులు అంతా ఆన్లైన్లోనే జరగాలన్నారు. రెవెన్యూ విభాగంలో పన్నుల వసూలుకు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. ఆస్తిపన్ను వసూళ్లకు సంబంధించి రిబేటు తదితర అంశాలపై నగరంలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రజారోగ్య విభాగంలోని బర్త్ అండ్ డెత్ రిజిస్ట్రర్లు, చలానాలను పరిశీలించారు. చలానాలు ద్వారా చెల్లించిన నగదు ఏ ఖాతాలకు జమ అవుతుందో తనిఖీలు చేశారు. మాన్యువల్ బిల్లులను ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించరాదని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పూతలపట్టు శాసనసభ్యులు ఎంఎస్ బాబు తెలిపారు. మంగళవారం మండలంలోని సెట్టేరి సచివాలయ పరిధిలోని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎంపీడీవో హరి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ ప్రజాసమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. గ్రామాల్లోని ప్రతిగడపకు వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు 98శాతం పూర్తయ్యాయని ప్రతిపథకంలోనూ ప్రతి ఇంటిలోనూ లబ్ధి పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ పాలకూర రామచంద్రారెడ్డి, వైస్ఎంపీపీ శిరీష్ రెడ్డి, జడ్పిటిసి సోమశేఖర్, సింగల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, ఏఎంసీ చైర్మన్ నారే సోమశేఖర్, కోఆప్షన్ నెంబర్ ఫిరోజ్ అహ్మద్, తహశీల్దార్ బెన్‌రాజ్, ఎంఈఓ నాగేశ్వరరావు, ఏఈలు కిషోర్ కుమార్, గుణశేఖర్ రెడ్డి, ఏపీఎం మీరాబాయి, ఏపీవో కిరణ్ పాల్గొన్నారు.


గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో

ఎస్‌జీటీలకు అవకాశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఉమ్మడి జిల్లాలో పనిచేస్తున్న సీనియర్ ఎస్‌జీటి ఉపాధ్యాయులను ఎస్ఎ ఇంగ్లీష్ అవసరమైన పాఠశాలలలో పనిచేసేందుకు నియమించనన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు మంగళవారం ఒక ప్రటనలో పేర్కొన్నారు. అర్హులైన ఉపాధ్యాయుల జాబితాను మండల విద్యాశాఖాధికారి, ఉప విద్యాశాఖాధికారికి ఇమైల్‌లో పొందుపరిచిన్నట్లు తెలిపారు. జాబితాలో పేర్లున్నవారు సీనియర్ ఎస్‌జీటి ఉపాధ్యాయులు వారిసేవ పుస్తకంను ఈనెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం సమావేశమందిరంలో హాజరుకావాలని తెలిపారు. అలాగే ఎంఈఒ జాబితాలో ఉన్న ఉపాధ్యాయులను జిల్లా కార్యాలయానికి హాజరు అయ్యే చూడాలని సూచించారు.

ఏపీఎన్జీఓ ఎన్నికలు ఏకగ్రీవమే...

ప్రజాశక్తి- పలమనేరు: రాష్ట్ర ఏపీఎన్జీవో ఎన్నికలు ఏకగ్రీవం కానున్నాయని, బండి శ్రీనివాసరావు మరొకసారి అధ్యక్షులుగా, శివారెడ్డి కార్యదర్శిగా ఎన్నిక లాంఛనప్రాయమేనని పలమనేరు ఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు పేర్కొన్నారు. బుధవారం విజయవాడలో జరగనున్న రాష్ట్ర ఏపీఎన్జీఓ సంఘం ఎన్నికలకు పలమనేరు ఎన్జీఓ హోం నుండి వివిధ శాఖల ఉద్యోగులు తరలివెళ్లారు. ఉద్యోగుల సమస్యల సాధనకు ఎన్జీఓ సంఘం ఎల్లప్పుడూ ముందు నిలబడి పోరాటం చేస్తుందని ఏడు దశాబ్దాల ఘనచరిత్ర కలిగి, రాష్ట్రంలో సంస్థాగతంగా అత్యంత బలంగా ఉన్న ఏకైక సంఘం ఏపీఎన్జీవోల సంఘం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతి యాదవ్, కార్యదర్శి జయమ్మ, ఉపాధ్యక్షులు మోహన్ రాం ప్రసాద్, శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హరి, కార్యవర్గ సభ్యులు సురేంద్ర, షమీమ్, నాగేశ్వరి, రాజు, బిందు, రాజేంద్ర ప్రసాద్ జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోండి



ప్రజాశక్తి- యాదమరి: ఫిజీషియన్ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని యాదమరి వైద్యాధికారి డాక్టర్ బి.అనిల్ కుమార్ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొట్టాల గ్రామంలో 104 ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ వైద్యసేవలు ప్రజలకు అందించారు. ఈసందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా మీ గ్రామానికి వైద్యబందం వచ్చి వైద్యసేవలు అందిస్తారని ప్రతిఒక్కరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యాదమరి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్యం మరింత చేరువ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ పిజియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ వైద్యశిబిరంలో 14 రకాల వైద్యపరీక్షలు చేస్తారని అలాగే 67 రకాల మందులను ప్రజలకు అందిస్తారన్నారు. చిన్నచిన్న జబ్బులకు ఇక్కడే వైద్యసేవలతో పాటు మందులు కూడా అందించడం జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి దివ్యశ్రీ, మహిళా ఆరోగ్య కార్యకర్త శైలజ, ఆశా కార్యకర్తలు మీరా, కళావతి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే అజెండా : మేయర్



ప్రజాశక్తి -తిరుపతి టౌన్: నగరంలో ఏ సమస్య ఉన్నా పరిష్కరించడమే మా ధ్యేయమని మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. 42 వ డివిజన్ కార్పొరేటర్ శేఖర్ రెడ్డి అభ్యర్థన మేరకు మంగళవారం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి రామచంద్ర నగర్, ద్వారకా నగర్ ఏరియాలలో గీతాంజలి స్కూల్ వద్ద, రోడ్డు, అండర్ డ్రైనేజీ లైన్ పరిశీలించారు. మేయర్, కమిషనర్ సంయుక్తంగా పరిశీలించిన తర్వాత ఇంజనీరింగ్ అధికారులను అంచనాలు తయారు చేసి టెండర్లు పిలవాలని ఆదేశించారు. చుట్టుపక్కల అపార్ట్మెంట్లు, స్కూల్స్, హెూటల్స్ ఉన్నాయని, వర్షాలు వస్తే చాలా ఇబ్బంది కలుగుతుందని, అందువల్ల సి.సి డ్రైన్, భూగర్భ అండర్ డ్రైనేజ్ లైన్, రోడ్డు సౌకర్యం కల్పించాలని మేయర్, కమిషనర్‌లకు వార్డు కార్పొరేటర్ ఇబ్బందులు తెలిపారు. త్వరలో టెండర్లు పిలిచి పని ప్రారంభిస్తామని తెలిపారు. ఎస్ఇ మోహన్, ఎంఇ వెంకటరామిరెడ్డి, ఆరోగ్యాధికారి హరికష్ణ, డి.ఈ. విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఇంటిపై జెండా నాటలేదని పలువురిపై దాడి



ప్రజాశక్తి-యర్రావారిపాలెం

మండలంలోని ఉదయమాణిక్యం పంచాయతీ సుక్రోళ్ళ గ్రామంలో తన ఇంటిపై వైసిపి జెండాలు నాటలేదని స్థానిక సర్పంచ్ కుమారుడు 60 మందితో వెళ్లి ఇండ్లపై దాడి చేశారని బాధితులు సుబ్రహ్మణ్యం, మురళి, పద్మనాభం మీడియాకు తెలిపారు. బాధితుల వివరాలు మేరకు .. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మండలంలోని ప్రతి ఇంటికి పండుగ కానుకగా బట్టలు పంపిణీ చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ వైసీపీ జెండాను కట్టుకోవాలని, లేనిపక్షంలో కనుమ పండుగ చేయకూడదని బెదిరించడంతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొందని, పలువురికి గాయాలయ్యాయని తెలిపారు. ఈ ఉద్రిక్తతపె సిఐ, ఎస్ఐలకు ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు. సిఐ తులసీరామ్‌ను వివరణ అడగగా రాజకీయ పార్టీలు గురించి గానీ, జెండాలు గురించి గానీ ఘర్షణ జరగలేదని, కనుమ పండుగ రోజు చిట్లాకుప్ప వేయడానికి వివాదంలో భాగంగా ఉద్రిక్తత చోటుచేసుకుందని తెలిపారు.

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో వైసిపిలోకి ..




చిన్నగొట్టిగల్లు : భాకరాపేట గ్రామ పంచాయతీ బీసీ కాలనీలోని టీడీపీ నుంచి వైసిపి లోకి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో చేరారు. ఎంపీపీ యుగంధర్ రెడ్డి ,డిసిఎమ్మెస్ చైర్మన్ సహదేవ రెడ్డి మండలంలో వైసీపీ బలోపేతంలో భాగంగా చేరికలకు కషి చేస్తున్నారు.మున్ముందు మరిన్ని చేరికలుంటాయని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపట్ల పలువురు ఆకర్షితులౌతున్నారన్నారు. కండువాలు కప్పి పార్టీలోకి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి స్వరూప మహేందర్ రెడ్డి, పార్టీ కన్వీనర్ కొండారెడ్డి, సర్పంచ్ భూపాల్ పాల్గొన్నారు.

కపిలతీర్థంలో సుబ్రహ్మణ్యస్వామి హోమం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుపతి కపిలేశ్వరస్వామివారి ఆలయంలో జరుగుతున్న హెూమ మహెూత్సవాల్లో భాగంగా మంగళవారం సుబ్రహ్మణ్యస్వామివారి హెూమం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పుణ్యాహవాచనం, కలశ స్థాపనపూజ, సుబ్రహ్మణ్యస్వామి హెూమం, పూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. 18వ తేదీ శ్రీ దుర్గా, లక్ష్మీ, సరస్వతి అమ్మవార్ల హెూమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈవో పార్థసారథి పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.55 వేలు విరాళం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి నెల్లూరు జిల్లా కావలి వాస్తవ్యులు రసపుత్ర సుభాన్ సింగ్ కుటుంబం మంగళవారం రూ.55 వేలు విరాళంగా అందజేశారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులకు అందజేసి అన్నదాన పథకానికి ఖర్చు చేయాల్సిందిగా కోరారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయం మర్యాదలతో స్వామీ అమ్మవార్ల దర్శనం చేయించారు.

అవినీతి అక్రమాలకు కేరాఫ్ చంద్రబాబు : మధు

తిరుపతి(మంగళం): అవినీతి దోపిడితో రాజ్యమేలుతూ అక్రమ కేసులతో వేధించడంలో దిట్ట టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడని, వైసిపి ప్రభుత్వంపై బురదజల్లడం విడ్డూరమని వైసిపి దళిత నేత మల్లారపు మధు విమర్శలు గుప్పించారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బలహీనవర్గాలంటే గిట్టని చంద్రబాబుకు వత్తాసు పలుకుతూ ఆయన మెప్పు కోసం కనీస రాజకీయ పరిజ్ఞానం లేని అజ్ఞాని ఎన్బీ. సుధాకర్రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించడం సిగ్గుమాలిన చర్యన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నేతగా ప్రజాదరణ పొందుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కషి చేస్తున్న చరిత్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిదన్నారు. ఈ కార్యక్రమంలో మల్లంగుంట సర్పంచ్ రామచంద్రయ్య, వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం నేత హరిచౌహాన్ నాయక్ పాల్గొన్నారు.

ఘనంగా కనుమ పండుగ



ప్రజాశక్తి-రొంపిచర్ల: మండలంలో కనుమ పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలు ప్రత్యేకంగా అలంకరించిన గోమాతలను కాటమరాజు వద్దకు తీసుకొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని 21 పంచాయతీల పరిధిలో ఉన్న గ్రామాలలో గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో గంగమ్మకు పూజలు చేసి పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. పంచాయతీ పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

వెదురుకుప్పం: మండలంలోని రెండు గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండగ సంబరాలు ప్రశాంతంగా జరిగాయి. మంగళవారం బ్రాహ్మణపల్లిలో వేలసంఖ్యలో జనం, వందల సంఖ్యలో పశువులతో పశువుల పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం ప్రశాంత వాతావరణంలో బ్రాహ్మణపల్లి గ్రామస్తులు పండుగ జరుపుకున్నారు. సుమారు మూడు గంటల పాటు పశువుల పండుగ జరిగింది.

వైభవంగా 'కొండ చుట్టు' ఉత్సవం

కార్వేటినగరం: మండల పరిధిలోని ఆలత్తూరు గ్రామంలో కొండ చుట్టు ఉత్సవం చాలా వైభవంగా జరిగింది. పరిసర గ్రామ ప్రజలు ఈ ఉత్సవంలో పాల్గొని గ్రామదేవత అయినటువంటి శ్రీముత్యాలమ్మ మండపంలోని శ్రీవినాయకుడికి పూజలు చేసి ఆనందోత్సవాలతో గడిపారు. స్థానిక సర్పంచ్ పుష్పాంజలి, వైఎస్ఆర్సిపి పార్లమెంటు కార్యదర్శి పురందరు, మాజీ సర్పంచ్ ధర్మయ్య, వైస్‌సర్పంచ్ చిన్ని, గ్రామస్తులు చిరంజీవి రెడ్డి, జనార్దన్ రెడ్డి, పూజారి సుబ్రహ్మణ్యం రెడ్డి, మునీంద్ర బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.



యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27 నుండి చేపట్టనున్న యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని మండల తెలుగు యువత అధ్యక్షుడు దేవపత్ని కిరణ్ నాయుడు అన్నారు. గంగాధర నెల్లూరు టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుని సీఎం చేయడానికి రాష్ట్రంలోని యువత సిద్ధంగా ఉందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందన్నారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకుని రాలేకపోవడంతో యువతీ యువకులకు ఉద్యోగాలు లభించక పక్క రాష్ట్రాలకు వలస వెళుతున్నారన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చిన సీఎం మోసం చేసారన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్, నేతలు శివప్రసాద్, గణేష్ రెడ్డి, జమీర్, ప్రకాష్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కిరణ్ నాయుడు

శిల్పారామంలో కళాతరంగిణి విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులకు జ్ఞాపికలు అందిజేస్తున్న శ్యాంసుందర్ రెడ్డి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: కడప పట్టణంలోని శిల్పారామంలో రాష్ట్ర పర్యాటకశాఖ అధ్వర్యంలో సోమవారం రాత్రి నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో బైరెడ్డిపల్లి కళాతరంగిణి సంస్థ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శాస్త్రీయ, జానపద, సాంప్రదాయ, సినీనృత్యాలతో అలరించిన విద్యార్థులను శిల్పారామాల రాష్ట్ర సీఈఓ శ్యాంసుందర్ రెడ్డి అభినందించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. అలాగే విద్యార్థులకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన కళాతరంగిని వ్యవస్థాపకులు రాజేష్‌బాబును సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో శిల్పారామం ఏఓ శివప్రసాద్ రెడ్డి, ఆర్గనైజర్ పద్మాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ముఖహాజరు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని తహశీల్దార్ కార్యాయలంలో ముఖహాజరు ప్రారంభమైంది. గతంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ హాజరు వేసేవారు. అయితే ప్రస్తుతం ఫేస్ యాప్‌లో ముఖంచిత్రంతో హాజరు వేసే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. ఇందులో భాగంగా మంగళవారం తహశీల్దార్ కార్యాయలంలోని సిబ్బంది ముఖహాజరు పద్ధతిలో అంటెండెన్స్ వేయడం జరిగింది. ఈ యాప్ ద్వారా 16మంది వారి హాజరును యాప్‌లో నమోదు చేయడం జరిగింది.



ఫోన్ ద్వారా ముఖహాజరు ద్వారా హాజరు నమోదు చేసుకుంటున్న డిప్యూటి తహశీల్దార్ కోమలి

జనరల్ న్యూస్

సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి : సిఐ



ప్రజాశక్తి- పులిచెర్ల: సైబర్ నేరాలపై గ్రామాల్లో యువతకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని కల్లూరు సీఐ ఆశీర్వాదం, ఎస్సై రవిప్రకాష్ రెడ్డి తెలిపారు. కల్లూరు పోలీస్టేషన్‌లో మంగళవారం మహిళా పోలీసులతో సమావేశంలో సీఐ, ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి ఆన్‌లైన్ మోసాలు, ర్యాగింగ్, దిశ యాప్, రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని తెలిపారు.

ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు

చిత్తూరు డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి

ప్రజాశక్తి -ఎస్ఆర్‌పురం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శిలాఫలాకాలను ధ్వంసం చేస్తే ఖబర్దార్.. ఈ శిలాఫలాకాలను ధ్వంసం చేసిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని.. వాడి అంతు చూస్తామని చిత్తూరు డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి పెద్దకొండేపల్లి వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శిలాఫలాకాలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మంగళవారం ఉదయం శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన విషయాన్ని స్థానికులు గుర్తించారు. దీనిపై ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పెద్దకొండపల్లి గ్రామం వద్ద ధ్వంసమైన శిలాఫలాకాన్ని మండల వైసీపీ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పిటిసి ప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, గుణశేఖర్ నాయుడు, చంద్రయ్య నాయుడు, దామోదర్ ఆచారి, దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

సంజీవి మొదలికి టీడీపీ నేతల నివాళి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: గంగాధరనెల్లూరు మండలం మహాదేవ మంగళంకు చెందిన టీడీపీ సీనియర్ బీసీనేత నటరాజ్ మొదలి తండ్రి సంజీవి మొదలి భౌతిక కాయానికి పలువురు టీడీపీ నేతలు నివాళులు అర్పించారు. మంగళవారం నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధానకార్యదర్శి పాచిగుంట మనోహన్ నాయుడు, పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కష్ణమనాయుడు, నేతలు స్వామి దాస్, నీరజాక్షులురెడ్డి, దేవసుందరం, అశోక్‌నాయుడు, దేవరాజులు, కోదండ రెడ్డి, నరసింహులు నాయుడు, జగన్నాథరెడ్డి, నెల్లేపల్లి సుబ్రమణ్యం, జీవరత్నం, ఆర్ముగం, ఉలగనాథన్, గోపి, బుజ్జిబాబు, జయప్రకాష్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న పాచిగుంట మనోహర్ నాయుడు

ఎంపీటీసీని పరామర్శించిన ఎంపీపీ రెడ్డప్ప


ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని వెంగంవారిపల్లి ఎంపీటీసీ రాజు ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం మండల ఎంపీపీ మగసాల రెడ్డప్ప రాజును పరామర్శించా వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెరుగైన చికిత్స అందించాల్సిందిగా వైద్యులను కోరారు.



సంక్షిప్త వార్తలు

క్రికెట్ టోర్నమెంట్

విజేతలకు బహుమతి ప్రదానం



పుత్తూరు టౌన్ : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని. తడుకు పంచాయితీ వేణుగోపాల పురం గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ తడుకు సర్పంచ్ పాశం వెంకటేష్ (బొబ్బిలి) ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రీడల్లో యువకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. అనంతరం విజేతలు విన్నర్ టీమ్ నరసింహులు, రన్నర్ టీమ్ హరి, విన్నర్, రన్నర్ టీమ్స్ కి నగదు బహుమతిని పాశం వెంకటేష్ (బొబ్బిలి) చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపి, లోకేష్, మధు, నవీన్, వాసు, కిషోర్ పాల్గొన్నారు.

ఉర్దూ కేలెండర్ ఆవిష్కరణ



పుత్తూరు టౌన్ : పట్టణంలోని. పుత్తూరు తెలుగుదేశం పార్టీ. ముస్లిం మైనారిటీ. నూతన సంవత్సరం ఉర్దూ క్యాలెండర్ ను. నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ. ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ చేతుల మీదుగా మంగళవారం గేటు పుత్తూరు వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాలిభాను ప్రకాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టేసారని. నిత్యవసర వస్తువులు ఆకాశానికి అంటుతున్నాయని తెలిపారు. ముస్లింలకు రంజాన్ తోపా ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల కార్యదర్శి డివిస్ గణేష్, రాష్ట్ర యువత మీడియా కోఆర్డినేటర్ డిజి ధనపాల్, ఖాజాపీర్ పాల్గొన్నారు.

ఘనంగా గోపూజ

పుత్తూరు టౌన్ : పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర ఆలయమునందు సోమవారం గోపూజ నిర్వహించారు. ఉభయదారులుగా పుత్తూరు పట్టణంలోనే రామానాయుడు కాలనీ చెందిన శివాలయ మాజీ చైర్మన్, బలిజ అభ్యుదయ సేవ సంఘం బలిజ అభ్యుదయ సేవా సంఘ అధ్యక్షుడు, సునీల్ కుమార్ ,సాయి గీత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుకుల మురళి పాల్గొన్నారు..

గోదాదేవి కళ్యాణం

సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలో వెలసి ఉన్న మధ్వెంకట రామమూర్తి ఆలయం లో ధనుర్మాసం సందర్భముగా సంక్రాతి పండుగను పురస్కరించుకొని గోదాదేవి కళ్యాణంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణంలో సోమవారం శ్రీ రంగనాధునితో గోదాదేవిని కొలువుతీర్చి శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. ఉభయదాతలు మోదుగుల విజయకుమార్ దంపతులతో పాటు మరి కొంతమంది ఉభయదాతలు పాల్గొన్నారు.

ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో

చీరలు పంపిణీ

గూడూరు రూరల్: ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం గూడూరు లోని బాలాజీ నగర్ లోని ప్రగతి ఆఫీస్ నందు కీర్తిశేషులు ఆర్ముగం 20వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు రమేష్ బేకరి అధినేత రమేష్ సహాయ సహకారాలతో 60 మంది మహిళలకు చీరలను, చికెన్ బిర్యానీని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, సెక్రటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.



చిట్టిబోయిన గోపి యాదవ్ ఆకస్మిక మృతి

బిఎన్ కండ్రిగ : వైఎస్ఆర్సిపి మండల మాజీ కన్వీనర్ చిట్టి బోయిన గోపి యాదవ్ ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటని, పార్టీ నాయకులు కార్యకర్తలు వాపోయారు. గోపియాదవ్ మంగళవారం ఉదయం తోట దగ్గరకు వెళ్లి తిరిగి శ్రీకాళమస్తికి వెళ్లి మందులను, పాలేరుకు భోజనం తీసుకొస్తానని చెప్పి వెళుతుండగా గుండెనొప్పి రావడంతో అలాగే ఒరిగిపోయాడు. ఎంజిఎం ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం, కోనేటి సుమన్, మండల కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి నివాళి అర్పించారు.

వైద్యుల రక్షణ చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

వైద్యులపై దాడులు జరగకుండా రక్షణ కొరకు దేశవ్యాప్తంగా వైద్యుల రక్షణ చట్టం అమలు చేయాలని ఐఎంఎ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ దగ్గుమాటి శ్రీహరిరావు, తిరుపతి శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ యుగంధర్, రాష్ట్ర నాయకులు వాసుదేవనాయుడు, డాక్టర్ సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతీ ప్రవీణ్‌పవర్‌ను కలిసారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు వైద్యుల రక్షణ కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ వైద్యుల రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేశారన్నారు. అనంతరం దేశవ్యాప్తంగా అమలు చేశారని గుర్తు చేశారు. ఇందులో దోషులకు మూడు సంవత్సరాలు శిక్ష, నాన్‌బెయిలబుల్ అమల్లో ఉండేదన్నారు. ఆస్పత్రులను సురక్షిత ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అలా లేకుంటే వైద్యులు అత్యవసర కేసులు, ప్రాణాపాయ కేసులు తీసుకునేందుకు భయపడతారన్నారు.



IN THE COURT OF THE IIND ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S. No. 296 OF 2022
AND
I.A.No. 300 of 2022
O.S.No. 296 of 2022

Between
B.Prakash ...Petitioner/Plaintiff
And
P.Jyothi ...Respondent/Defendant

SUMMONS TO THE RESPONDENT / DEFENDANT

To
P.JYOTHI, S/o P.Kodandaiah,
residing at Diguvapalakuru Harijanawada,
Diguvapalakuru Village and Post,
Puthalpattu Mandal,Chittoor District, AP
Sir, Please take notice that the above named plaintiff filed the above suit against you for recovery of amount and also filed I.A.No.300 of 2022 for attachment of the property and above suit O.S.No.296 of 2022 and I.A.No.300 of 2022 is posted to **01-02-2023** for your appearance. Please be present before the said court on the said date at about 10-30 A.M either in person or through an Advocate and to file objections if any,Otherwise the matter wil be decided exparte.
Hearing Date :01-02-2023

Sd/- A.GIRIDHARAN SHARMA
Advocate,Chittoor,Cell :97049 07961

IN THE COURT OF THE IX th ADDL. DISTRICT & SESSIONS JUDGE CHITTOOR
E.A. No. 164 /2022
L.A. No. 1919/2019
CC. No. 667/2018-IVth ADM, Court, Chittoor
E.P.No.22/2021

Between:
A. Samu ... Decree Holder
And:
V. Dasaradha ... Judgment Debtor

NOTICE TO J.Dr

V. Dasaradha, S/o.Venkatappa, residing at Yalakallu Village, V. Kota Mandal, Chi ttoor District, AP,
sir,
The above EP No.22 of 2021 and LA.No.1919/2019 in CC.No.667 of 2019, filed by the D.Hr against the J.Dr for realisation of EP amount is posted to 02-02-2023 for your appearance before the above said court. Hence you are hereby directed to appear before the above said court either in person or through advocate by 10.30 AM on 02-02-2023, failing which the matter will be decided ex-parte.

C. Harikrishna, B.Sc, LL.B.,
A. VijayaKumar, B.Sc., LL.B
Advocate for D.Hr
Cell No. 7013556762.